



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 11 మే 2025 పేజీలు 8


# అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తాం

## - ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి
## - 33 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల అందజేత

**బిజినేపల్లి మేజర్‌న్యూస్:** అర్హులందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలాలను అందించి అండగా ఉంటామని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి ఉన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఆయా గ్రామాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను, 22 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, పలువురు రైతులకు సబ్సీడీ స్ప్రింకర్ల సెట్లను అందజేసి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. ప్రతి పక్ష పార్టీల నాయకులకు ప్రజలకు అందుతున్న ఫలాలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత గృహా విద్యుత్, సబ్సీడీ రుణాలు అర్హులైన అందుతుండడంతో ప్రజలు తమ వైపు చూసే అవకాశం లేకుండా పోతుందన్నా ఆందోళనతో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వాటిని నమ్మవద్దని సూచించారు. రాబోయ్యే రోజుల్లో ప్రజలకు మరిన్ని సంక్షేమ ప దకాలను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రమణ రావు, తహసీల్దార్ శ్రీరాములు, సీనియర్ అసిస్టెంట్ వారతి, భగవంత్ సాగర్, కాంగ్రెస్ మండల అధ్యకుడు మిద్దె రాములు, మాజీ సర్పంచులు గంగనమోని తిరుపతయ్య, అమృత్ రెడ్డి, శ్రీశైలం, రాగి మధుసూదన్ రెడ్డి, గోవిందు రామకృష్ణ మ క్తార్, జయకృష్ణ వంగ రామన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ఖలీల్, నిరంజన్ రావు, నరేందర్ గౌడ్, గోవా శేఖర్, ఈర్ల శ్రీకాంత్, కత్తె ఈశ్వర్, వెంకటేష్ గౌడ్, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.






# ప్రజలు జమిలి ఎన్నికల వైపు చూస్తున్నారు

**కోస్గి మేజర్ న్యూస్:** భారత దేశ ప్రజలు వన్ నేషన్,వన్ ఎలక్షన్ కోసం జమిలి ఎన్నికల వైపు చూస్తున్నారని వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాష్ట్ర స్టరింగ్ కమిటీ సభ్యులు కొల్లి మాధవి,ఆధ్యాత్మిక వేత్త భాస్కర్ యోగి అన్నారు. శనివారం స్థానిక వేద పాఠశాలలో నిర్వహించిన వన్ నేషన్,వన్ ఎలక్షన్ కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.దేశ వ్యాప్తంగా మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కొవింద్ ఆధ్వర్యంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కమిటీ వేయడం జరిగిందని అన్నారు. దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడం వలన ప్రజలపై భారం పడకుండా ఉండేందుకు అస్కారం ఉందన్నారు. 1956 తరువాత దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించారని గుర్తు చేశారు. పార్లమెంట్, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ఒకేసారి జరపాలని కేంద్ర ప్రభుత్వం బావిస్తుందని అన్నారు. 29 రాష్ట్రాలలో విడతల వారిగా ఎన్నికలు జరుగుతాయని దానివల్ల ఆయా రాష్ట్రాలలో జరిగే అభివృద్ధికి కూడా ఆటంకాలు ఏర్పడుతాయని అన్నారు. ఎన్నికల సంఘము పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కోసం సుమారుగా 4వేల కోట్ల ఖర్చు చేస్తుందని వారు తెలిపారు.జమిలి ఎన్నికలకు బీజేపీకి ఎలాంటి సంబంధం లేదు,ఇది భారత ఎన్నికల సంఘం,మేధావుల ఆలోచనతోనే జమిలి ఎన్నికలు చేపట్టాలని అవగాహన సదస్సులు చేపడుతున్నట్లు తెలిపారు.భారత దేశం ఇప్పటికే ప్రపంచంలోనే 4వ ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా ఎదిగిందని అన్నారు.నీతి ఆయోగ్ కూడా జమిలి ఎలక్షన్ నిర్వహణకు పలు సూచనలు చేసారని అన్నారు.కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వ గడువు ముగియలేదు కాబట్టి జమిలి ఎన్నికలకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని మేధావులు ఆలోచిస్తున్నారని అన్నారు.జమిలి ఎన్నికలు మోడీ తీసుకున్న నిర్ణయం కాదని, ప్రజల అభిప్రాయం మేరకు ప్రభుత్వం తీసుకునే నిర్ణయం మాత్రమే అని అన్నారు. ఈకార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు బస్వరాజ్,కోస్గి కమిటీ కన్వీనర్ సుదర్శన్ రెడ్డి,పట్టణ మేధావులు, యువకులు ,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.






# ఉదండాపూర్ నిర్వాసితుల పరిహారం పెంపునకు ముఖ్యమంత్రి సానుకూలం

## - ప్రస్తుతం ఫైనాన్స్ పరిశీలనలో ఉన్న ప్రతిపాదనలకు త్వరలోనే ఆమోదం
## - ఉదండాపూర్ రిజర్వాయర్ నుంచి కాలువల నిర్మాణానికి కూడా టెండర్లు పిలవాలి
## - పెండింగ్‌లో ఉన్న రూ. 40 కోట్లు విడుదల చేయాలి - జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల అర్బన్ మేజర్‌న్యూస్:** ఉదండాపూర్ ప్రాజెక్ట్ నిర్వాసితులకు అర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ పరిహారం పెంపునకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని, ఉదండాపూర్ నిర్వాసితులకు సంబంధించిన శుభవార్తను త్వరలోనే వింటారనీ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని జలసౌదాలో ఉదండాపూర్ ప్రాజెక్ట్ నిర్వాసితుల పరిహారం పెంపు సమీక్షా సమావేశంలో ఆయన నిర్వాసితుల సమస్యలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వివరించారనీ తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ అర్ అండ్ ఆర్ ప్యాకేజీని పెంచడానికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగానే ఉన్నారని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రస్తుతం ఆర్థిక శాఖ పరిశీలనలో ఉన్నాయని త్వరలోనే వాటిని ఆమోదించడం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం నిర్వాసితులకు పెండింగ్ లో ఉన్న 40 కోట్లు రూపాయలు చెల్లింపులు పెండింగ్ ఉన్నాయని వాటిని వీలైనంత త్వరగా విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. రిజర్వాయర్ నిర్మాణ పనులతో పాటుగా నీటి కాలువల నిర్మాణ పనులన కూడా వెంటనే చేపట్టాలని దీనికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని కోరినట్లు చెప్పారు. అలాగే కోడ్గల్, బైరంపల్లి, వాడియాల లో చెక్ డ్యాం ల నిర్మాణాలను కూడా చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో పాటుగా నీటి పారుదల శాఖ కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఈ ఎన్ సి అరుణ్ కుమార్, వినయ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన క్యామ మల్లయ్య



**వంగూరు మేజర్ న్యూస్.** మండలంలోని ఉమ్మాపూర్ గ్రామ నివాసి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆర్కపల్లి రేణుక అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న అచ్చంపేట యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య శనివారం మృతుని నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో అంకూరి బాలస్వామి శ్రీశైలం శ్రీను భగవంతు సత్యనారాయణ వెంకటయ్య బాలయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిమితికి మించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు : ఎస్ఐ శంషోద్దీన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** శనివారం మండల కేంద్రంలో కోదాడ జడ్చర్ల రహదారిపై ఎస్ఐ శంషోద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటారని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అన్నారు . ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా తిరిగేవారిపై కేసులు నమోదు చేయబడుతాయని హెచ్చరించారు. ప్రతి వాహనానికి నంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ శంషోద్దీన్ అన్నారు. ఎస్ఐ వెంట కానిస్టేబుళ్లు మల్లేష్, మహేష్ ,వేణు, జంగయ్య ఉన్నారు.

## రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులు : బికేఎస్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వడ్లు పండించిన రైతులను అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని బి కే ఎస్ జోనల్ కార్యదర్శి వేంకొబా ,జిల్లా కార్యదర్శి మహిపాల్ రెడ్డి,ఉత్కుర్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, అంజప్ప ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు.నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలము అవసలోని పల్లి గ్రామంలో రైతులు వెయ్యి పది రకము వడ్లు పండించారని ఈ విషయము ఉట్కూరు మండల సహకార సంఘం కొనుగోలు కేంద్రం కోఆర్డినేటర్ విద్యాసాగర్ కు తెలపడం జరిగినదనీ అన్నారు. వారం రోజుల నుండి ధన్వాడ తీలేరు రైస్ మిల్లుకు ధాన్యం తీసుకువెళ్లారు. నాలుగు రోజుల నుండి ట్రాక్టర్లలో చుట్టుముట్టు గ్రామాల 100 ట్రాక్టర్లు వరి ధాన్యం అన్లోడ్ కావడం లేదని అన్నారు. సహకార సంఘం నిర్వాహ కులు, విద్యాసాగర్ కు ఫిర్యాదు చేయడంతో ఎలిగండ్ల కన్నయ్య రైస్ మిల్ వారితో మాట్లాడడం జరిగిందనీ తెలిపారు. మీరు ధాన్యం అక్కడికి తరలించాలని సమాచారం ఇచ్చారనీ తెలిపారు. రెండు రోజులైనా ఇంతవరకు అన్లోడ్ కావడం లేదునీ మళ్లీ కన్నయ్య మిల్లులో దగ్గర పరిసరాల గ్రామ రైతుల ట్రాక్టర్లు అన్లోడ్ చేస్తున్నారు ఈ విషయాన్ని రైతులని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిబంధనలు పాటించి ఆరుగాలం శ్రమతో పండించి న వడ్లను కొనుగోలు కొరకు ముప్పు తిప్పలు పెట్టి మిల్లుల చుట్టూ తిప్పుతున్నారనీ అన్నారు. ప్రభుత్వము రైతుల జీవితాలతో ఆడుకుంటూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు.ఈవిషయము జిల్లా కలెక్టర్ దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## మోటార్ దొంగతనం చేసిన గుర్తు తెలియని మహిళ

**రేవల్లి మేజర్ న్యూస్ :** శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని ఓ మహిళ మోటార్ దొంగతనం చేయడం నాగపూర్ గ్రామంలో జరిగింది రేవల్లి ఎస్ ఐ రజిత కథనం మేరకు నాగపూర్ గ్రామంలో ఒక ఇంటిలో నుంచి రైతులు ఉపయోగించే బావి మోటర్ ఒక మహిళా దొంగలించుకొని వెళుతుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు.ఈ విషయం తెలిసి ఆ మహిళపై ఇంటి యజమాని బాలకృష్ణ చారి స్థానిక రేవల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.పిర్యాదు తీసుకున్న ఎస్ఐ వి.రజిత దొంగతనానికి పాల్పడిన మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మహిళ వెంట పెద్ద ముఠా ఉన్నట్లు ఆరోపణలున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భారత్ విజయం సాధించాలని ప్రత్యేక పూజలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** భారత్–పాక్ మధ్యలో జరిగే యుద్ధంలో భారత సైనికులకు శక్తి,సామర్థ్యాలు చేకూర్చాలని,భారత సరిహద్దు ప్రాంతాల ప్రజలు సురక్షితంగా ఉండాలని,భారతదేశం విజయం సాదించాలని మండల పరిధిలోని కొండాపూర్ గ్రామప్రజలు గ్రామంలోని ఆంజనేయ స్వామికి సిందూరం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి భారతీయుడు దేశభక్తి,దైవభక్తి కలిగి ఉండాలిని, మనమందరం భారత సైనికులకు అండగా ఉండాలని భారతదేశం విజయం సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ యాదయ్య, రాఘవేందర్ రెడ్డి, రాఘవేందర్ చారి,పూజారి సత్తయ్య, యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ జాగిలంతో ఆకస్మిక తనిఖీలు : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో శనివారం రోజు నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండ నర్వ మండల కేంద్రంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో, పన్ షాప్‌లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారివివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసి సురేష్ బాబు, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేశ్ పాల్గొన్నారు.

## అధికార లాంచనాలతో కానిస్టేబుల్‌కు అంత్యక్రియలు



**లింగాల, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన కానిస్టేబుల్ మోట మహేందర్‌కు పోలీసులు అధికారులు లాంఛనాలతో శనివారం లింగాలలో అంత్యక్రియలు నిర్వహించారు. పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న 2009



బ్యాచ్కు చెందిన కానిస్టే బుల్ మహేందర్ (34) ఉద్యోగరీత్యా గురు వారం ఉదయం 11 గంటల సమయంలో హైదరాబాద్ లోని మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఓ కారు అతని స్కూటీని ఢీకొట్టడంతో మహేందర్ కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం తుది శ్వాస విడిచారు. పోస్టుమార్టం అనంతరం పార్థివదేహాన్ని అతనుస్వగ్రామమైన లింగాలకు తీసుకొని వచ్చారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారి ఆదేశాల మేరకు లింగాల, పెద్దకొత్తపల్లి ఎస్సైలు వెంకటేశ్వర్లు గౌడ్, సతీష్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీసులు అధికార లాంచనాలతో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భార్య అంజలి ఒక కొడుకు ఉన్నారు.

## జవాన్ మురళి నాయక్ సేవలు మరువలేనివి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** వీర జవాన్ మురళి నాయక్ చేసిన సేవలు భారతదేశ0 మర్చిపోదని కోయిలకొండ నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆది ఆంజనేయ స్వామి ఆలయం సామూహిక పూజలు నిర్వహించి వివేకానంద చౌరస్తా వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. జరుగుతున్న యుద్ధంలో పాకిస్తాన్ పై భారత్ విజయం సాధించాలని వారు కోరారు. పాకిస్తాన్ని భూస్థాపితం చేయాలంటూ నినాదాలు చేశారు. అనంతరం దేశ రక్షణ కోసం యుద్ధం చేస్తూ అమరుడైన వీర జవాన్ మురళికి నాయకులు, యువకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణయ్య. మోహన్ రంగయ్య. రాములు గౌడ్. పాండు. శ్రీనివాసులు. వెంకట్ నారాయణ. రాఘవేంద్రరావు. పార్థసారథి. రిటైర్డ్ ఆర్మీ జవాన్ సత్యనారాయణ. రామస్వామి. లక్ష్మీనారాయణ గౌడ్. తిరుపతి గౌడ్. రాజు .రాజేష్. అప్పి. నరేష్. తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ మురళి నాయక్ సేవలు మరువలేనివి. - మిడ్జిల్ అకిలపక్షం అద్వర్యంలో నివాళులు అర్పించిన నాయకులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :**వీర జవాన్ మురళి నాయక్ చేసిన సేవలు భారతదేశ0 మర్చిపోదని మిడ్జిల్ మండల అకిలపక్షం నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రం చౌరస్తా లో భారీగా ర్యాలీ నిర్వహించారు. జరుగుతున్న యుద్ధంలో పాకిస్తాన్ పై భారత్ విజయం సాధించాలని వారు కోరారు. పాకిస్తాన్ని భూస్థాపితం చేయాలంటూ నినాదాలు చేశారు. అనంతరం దేశ రక్షణ కోసం యుద్ధం చేస్తూ అమరుడైన వీర జవాన్ మురళికి నాయకులు, యువకులు రెండు నిముషాలు మౌనం పాటించి ,నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మాజీ యంపిటిసి గౌస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తంగేళ్ల అల్వాల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, డిష్ బాల్ రెడ్డి, శంకర్ ముదిరాజ్ ,బాలయ్య ,నరేందర్ రెడ్డి,ఉస్మాన్,కోట్ల పర్వతాలు,గోద కృష్ణ,శ్రీనివాస్ నాయక్,భాస్కర్ నాయక్, తిరుపతి నాయక్ ,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ జిల్లా ఉపాధ్యక్షుడిగా యం శంకర్




**నర్వ మేజర్ న్యూస్:** మీసేవ అసోసియేషన్ నూతన కమిటీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులుగా రెండవ సారి నర్వ మండల మీసేవ కేంద్రం నిర్వాహకులు మల్లన్ కోటి శంకర్ ను రాష్ట్ర కమిటీ నియమించింది. శనివారం నారాయపేట జిల్లా కేంద్రం లోని మాడ్రన్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన నూతన జిల్లా కమిటీ ఎన్నిక సమావేశనికి రాష్ట్ర అధ్యక్షులు భైర శంకర్, జనరల్ సెక్రెటరీ అబ్దుల్ మోహిద్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మీసేవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన అనంతరం నిర్వాహకులకు మీసేవ అసోసియేషన్,మీసేవ ఫెడరేషన్ గురించి జిల్లాలోని ఆయా మండలాల మీసేవ నిర్వాహకులకు పలు సలహాలు,సూచనలు చేశారు.జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నూతన ఉపాధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని మీసేవ నిర్వాహకుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.నర్వ మండలం నుండి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైనా శంకర్ కు తోటి మీసేవ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరిత తిరుపతయ్య క్యాంప్ కార్యాలయంలో గద్వాల పట్టణానికి చెందిన ఎం.డి. అజ్మాత్ 60,000/- సుంకన్న 60,000/- గౌని రాముడు 19.000/- వెంకట్రాములు 12,000/- జయప్రకాశ్ 12,000/- లబ్ధిదారులకు మొత్తం 1,63,000/- రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ పేద నిరుపేద కుటుంబానికి అండగా ప్రభుత్వ సహాయ నిధి కింద సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రతి ఒకరు ప్రభుత్వ పతకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు,చింతరేవుల సురేష్, టిఎన్ఆర్ జగదీష్, కౌసర్ బేగ్,మేస్త్రీ కృష్ణ,తూం కృష్ణయ్య గౌడ్, శివరాజు,కుమ్మరి నారాయణ, జమ్మిచేడు రాము, ఓబులోనిపల్లి పరుశరాముడు, గోవింద్, నాగరాజు, వీరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

### - దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకుడు అధ్యక్షులు. కాశపోగు జాన్



**గద్వాల మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై పోలీసుల నిర్బంధ తనిఖీలు చేస్తోందని, ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్ అన్నారు. శనివారం దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. వార్త రాయడం సమాజంలో జర్నలిస్టు ప్రాథమిక ధర్మం అన్నారు. కక్ష సాధింపు చర్యలో భాగంగా కేసులు పెట్టినట్లు భావిస్తున్నామని, రాజ్యాంగానికి ఏ వ్యవస్థ అతీతం కాదన్నారు. విలేకరి వార్త రాస్తే ఎడిటర్లపై కేసులు పెడుతున్నారని, ప్రజాస్వామిక విలువలను గౌరవించడం లేదని దీన్ని బట్టి తెలుస్తోందన్నారు. పోలీసులు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా సోదాలు చేస్తున్నారని, ఇలాంటి చర్యలు పత్రికా స్వేచ్ఛకి విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ జర్నలిస్టుకు అన్యాయం జరిగినా ముందుండి మాట్లాడేది దళిత జర్నలిస్టు ఫోరం అని ఆయన అన్నారు.

## విద్యార్థులు నచ్చిన సబ్జెక్టు ఎంచుకోవాలి

### - తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా కార్యదర్శి కేదార్నాథ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్:** పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులో చేరాలని మీరు ఎంచుకున్న సబ్జెక్టు మీ ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా ఎంపిక చేసుకోవాలని టీజీవీపీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఉడుత కేదార్నాథ్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్లు తీసుకునేటప్పుడు ఆ కాలేజీ యొక్క ఆధ్యాపక బృందం, వసతి సౌకర్యాలు ,హాస్టల్ సౌకర్యాలు పరిశీలించిన పిదప కళాశాలల్లో చేరాలని, అసౌకర్యాలు ఉన్నటువంటి కళాశాలలో చేరి వారికి సర్టిఫికెట్లు ఇచ్చి ఇబ్బందులు పడవద్దని సూచించారు విద్యార్థుల సలహాల కోసం తెలంగాణ విద్యార్థి పరిషత్ హెల్ప్ లైన్ నెంబర్లు అయిన 7386820819, 9959395310 లకు ఫోన్ చేసినట్లయితే సలహాలు ఇస్తామని అన్నారు.

## భక్తితో శనిత్రయోదశి పూజలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణం లోని శనిశ్వర స్వామి దేవాలయం శని త్రయోదశి సందర్భంగా భక్తులతో కిక్కిరిసి పోయింది స్వామి వారికి నల్ల వస్త్రాలు సమర్పించి తైలాభిషేకం పుష్పా లంకరణ ప్రత్యేక పూజలతోపాటు మహామంగళ హారతి సర్వదర్శనం తీర్థప్రసాద వితర్ణ నిర్వహించారు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## సీఎం పర్యటనకు ఏర్పాటు ముమ్మరం చేయాలి : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం లోని ఏజెన్సీ గ్రామాల్లో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభానికి ఈ నెల 18న నల్లమల ప్రాంతం ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి అచ్చంపేటకు రానున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లు ముమ్మరం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధికారులను ఆదేశించారు. పిఎసి మెంబర్ లతో కలిసి అచ్చంపే ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శనివారం అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ లోని అటల్ శాఖ అతిథి గృహంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూరూ. 12600 కోట్లతో బృహత్తర కార్యక్రమం. అచ్చంపేటలో ప్రారంభానికి ఏర్పాట్లు పోడుభూములకు సౌర విద్యుత్ తో పాటు సాగునీటి వసతి.6లక్షల ఎకరాల భూమి సాగులోకి.లబ్ధిపొందనున్న 2.10లక్షల మంది రైతులు గిరిజనులు ఆర్థిక స్వావలంబన మెరుగుపరిచేందుకు ప్రణాళిక. మన్ననూరులో సీఎం చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇదో బృహత్తర పథకం చెంచులు. గిరిజనుల జీవితాలలో వెలుగులు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా సౌర గిరిజల పథకాన్ని అమలులోకి తెస్తుందని, ఇందులో భాగంగా ఈనెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రారంభించుకోబోతున్నాం అని ఈ పథకం అమలు అయితే నల్లమలలో ఉండే గిరిజనులు, చెంచుల జీవితాలలో కొత్త వెలుగులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ, మరియు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవిలో దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** వేసవిలో పిల్లలకు సెలవులు ఉండటంతో చాలామంది ప్రయాణాలు చేస్తారు ఇదే అదునుగా దొంగలు చేతివాటం చూపిస్తారు ఊళ్ళకు వెళ్లేవారు ఇంటి బయట నిద్రించేవారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. శనివారం రోజు వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్టేషన్ ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్టేషన్ పరిసరాలను తనిఖీ చేసి పోలీస్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలపై వాటి ప్రస్తుత స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోలీస్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా గట్టిగా గస్తీ నిర్వహిస్తూ ఆరికట్టాలను సూచించారు. పోలీస్టేషన్ లో నమోదైన కేసుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రికార్డుల నిర్వహణ తప్పకుండా నవీకరిస్తూ ఉండాలని, ఎటువంటి పెండెన్సీ లేకుండా రికార్డుల నిర్వహణ చేయాలనే సూచించారు. పోలీస్టేషన్లో రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించి బాధితుల పట్ల వ్యవహరించే తీరును, ఫిర్యాదులను పరిష్కరించే తీరును పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ క్రమశిక్షణతో విధులను నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మమేకమై సత్సంబంధాలను మెరుగుపరుచుకుంటూ, ఎలాంటి రిమార్కులు లేకుండా, ప్రజలలో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే విధంగా విధులను నిర్వర్తించాలని సూచించారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ సమాచార సేకరణలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎస్సై, యుగంధర్ రెడ్డి, పోలీసుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ ఉపసంహరించుకోవాలని సమ్మె

### - నల్లవెల్లి కురుమూర్తి సిఐటియు జిల్లా కార్యదర్శి



**జడ్చర్ల అర్బన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ నీ వెంటనే ఉపసంహరించు కోవాలనీ సి ఐ టి యు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు.శని వారం జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్ లో పట్టణ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు గానీ,మాట్లాడే హక్కు గానీ, కనీస వేతనాలు అడిగే హక్కు గాని, లేకుండా చేసి పెట్టుబడుదారులకు అనుకూలంగా, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను తీసుకొచ్చిందని ఆరోపించారు. ఈ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగానే ఈనెల 20న దేశవ్యాప్తి సమ్మె జరుగుతుందని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసి కార్మిక చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. 8 గంటల పని దినం బదులు 12 తీసుకొచ్చిందని, కనీస వేతనాలు అడిగే హక్కును కూడా కార్మికులు కోల్పోతున్నారు అని అన్నారు. ఈఎస్ఐపిఎఫ్ గ్రాడ్యూటీ, పెన్షన్ వర్తించకుండా కార్మికులకు అన్యాయం చేసేటటువంటి ఈ 4 లేబర్ కోడ్లను వ్యతిరేకంగా సమ్మెలో సకల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరము పట్టణ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె పోస్టరు విడుదల చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, జిల్లా మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు,ఆకుల వెంకటేష్, కమిటీ అధ్యక్షుడు మహేష్ ఉపాధ్యక్షులు అలివేలు, దేవమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ, శివ లీల, యాదమ్మ,గిద్ద శంకర్ నరసింహ, విద్యాసాగర్, పాండు కురుమూర్తి, యాదయ్య మహేష్ పాల్గొన్నారు.

## వడ్డేమాన్‌లో శనేశ్వర స్వామికి వైభవంగా శని త్రయోదశి ప్రత్యేక పూజలు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీ విశ్వవాసు సంవత్సరం వైశాఖ మాసం శుక్ల శని త్రయోదశి శనివారం నాడు శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠంవిశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ భక్తులు ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి,నవమి,త్రయోదశి చతుర్దశి,అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేష పుణ్యఫలతం దక్కుతుందని అన్నారు.ఈ మాసం శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించిన విశేష పలితం ఉంటున్నది అన్నారు.మీన రాశి నుండి మేష రాశి వరకు గల వారికి జన్మరీత్యా గోచార రీత్యా ఉన్న సంచారంలో శని గ్రహదోష పరిహార నిమిత్తం శనీశ్వర స్వామికి శక్తి కొలది తిలతైల అభిషేక పూజలు,అష్టోత్తర పూజలు,స్వామివారిని దర్శించుకోవడం, ఆరాధించడం,నామం జపించడం విశేష ఫలితం ఉంటుందని అన్నారు. అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారుభక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనిత్రయోదశి ఉన్నందున వడ్డేమాన్ ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు భక్తులకు ఏర్పాటు చేశారు. స్వామివారిని దర్శించిన భక్తులందరికీ అల్పాహారంతోపాటు అన్నప్రసాద వితరణ చేశారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకర్,పుల్లయ్య,వీర శేఖర్, శ్రీకాంత్ రెడ్డి,ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవంతమైన రక్తదాన శిబిరం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శనివారం లయన్స్ క్లబ్ ఆమనగల్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జనరల్ ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ డాక్టర్ వి, దామోదర్ రెడ్డి పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు, రక్తదాన శిబిరంలో 35 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు, రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానమని డాక్టర్ దామోదర్ రెడ్డి పేర్కొన్నారు, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, డాక్టర్ యశోద, నాయకులు జగదీష్, షానవాజ్ ఖాన్, జిల్లెల్ల రాములు, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, దారమోని గణేష్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, మైనార్టీ నాయకురాలు రేష్మ బేగం, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల 'అపూర్వ' సమ్మేళనం

### - 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న డీవీఎం 10త్ బ్యాచ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఆపదలో ఉన్న స్నేహితులను మనమంతా ఆదుకోవాల్సిన అవసరం ఉందని విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎప్పటికీ మరువబోమని పలువురు పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలోని దయానంద విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో 2000 -2001 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత రజతోత్సవంగా పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని శనివారం పాఠశాలలో నిర్వహించి కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు తాజా పరిస్థితులను కుటుంబ వివరాలను సభా వేదికగా పంచుకున్నారు. విద్యా బుద్దులు నేర్పిన అధ్యాపకులను కార్యక్రమానికి ఆహ్వానించి పాఠశాల చదువుకునే సమయంలో జరిగిన విషయాలను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆటపాటలతో విందు కార్యక్రమంతో గడిపి అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపిని సంస్థగతంగా బలోపేతం చేయాలి : బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లపూర్ శ్రీనివాసులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బిజెపిని సంస్థగతంగా బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లపూర్ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీబాంకేట్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యకర్తలు సమావేశానికి జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా అల్లపూర్ శ్రీనివాసులు, నాగురావు నమాజీ, అట్లూరి రామకృష్ణ, కొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీ బలోపేతం బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు, బడుగు, బలహీన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో వివరించి పార్టీ వైపు ఆకర్షితులయ్యాల చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాల్లో గెలిపించే దిశగా కృషి చేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపే లక్ష్యంగా బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. పార్టీలోని అన్ని శ్రేణులు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ప్రజలను పార్టీ వైపు ఆకర్షితులను చేసి పార్టీకి ఓటు వేసే దిశగా చైతన్యం చేయాలని సూచించారు. ప్రస్తుతం తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్తాన్‌తో యుద్ధాన్ని ఎంతో చాకచక్యంగా ఎదుర్కొంటున్నరన్నారు. సహాసోపేత నిర్ణయాన్ని తీసుకోవడం పట్ల దేశాప్రజలు మోదీని అభినందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పున్నంచెంద్ లాహెూటి, సాయిబన్న పోషల్ వినోద్, శ్రీనివాసులు, రఘురామయ్య గౌడ్, చెంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్ గ్రేడులతోనే సరి పెడితే ఎలా..?..

### - ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని వేధిస్తున్న వైద్యుల కొరత...
### - మెరుగైన వైద్య సేవలు అందుతున్నా... వసతుల లేమితో ఎదురవుతున్న ఇబ్బందులు...
### - ప్రసవాలలో రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలవడం హర్షనీయం
### - బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అప్ గ్రేడులతోనే సరి పెడితే ఎలా? అని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రశ్నించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆయన సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు, వైద్యుల కొరత, వైద్య సిబ్బంది కొరతను ఆర్ఎంవో డాక్టర్ జావేద్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా ఏరియా ఆసుపత్రిగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని కాలక్రమేనా అప్ గ్రేడ్ చేస్తూ నేడు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిగా మార్చడం, అందులోనూ మెడికల్ కళాశాల మంజూరై టీచింగ్ ఆసుపత్రిగా కూడా కొనసాగుతుందని అన్నారు. కేవలం అప్ గ్రేడ్ తోనే సరిపెడుతున్న ప్రభుత్వం అందుకు అనుగుణంగా వైద్యులను, వైద్య సిబ్బందిని నియమించకపోవడం వల్ల రోగులకు, రోగుల సహాయకులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఉన్న కొద్దిమంది వైద్యులే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ పని ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ప్రసవాలలో రాష్ట్రంలోనే సంగారెడ్డి, మహబూబ్ నగర్ తర్వాత వనపర్తి మాతా శిశు సంరక్షణ కేంద్రం ఉందని, నెలలో దాదాపు 500 ప్రసవాలు చేస్తూ రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. పారిశుద్ధ్య విషయంలో సంతృప్తి ఉన్నప్పటికీ ఇంకాస్త మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా జనరల్ ఆసుపత్రికి అనుగుణంగా వైద్య పోస్టులు లేకపోవడం ఇక్కడి ప్రజలకు ఒక శాపంలా మారిందని, 39 ప్రొఫెసర్ పోస్టులకు గాను 14 మంది మాత్రమే ఉన్నారని, అసోసియేట్ పోస్టులు 26 ఖాళీగా ఉన్నాయని, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు కూడా దాదాపు 65, ట్యూటర్ పోస్టులు 8, ఎస్ ఆర్ పోస్టులు కూడా చాలావరకు ఖాళీగా ఉన్నాయని అన్నారు. స్వయాన ముఖ్యమంత్రి చదువుకున్న జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉండడం సరికాదని, వెంటనే అన్ని రకాల వైద్య పోస్టులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయాలన్నారు. నియోజకవర్గ ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను జిల్లా ఇన్చార్జి మంత్రికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆసుపత్రి నిర్మాణ పనులు వీలైనంత త్వరగా మొదలు పెట్టాలన్నారు. పేదలకు మెరుగైన ఉచిత వైద్యం అందాలన్నదే తమ లక్ష్యమని, బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో గతంలో కూడా ఉచిత విద్యా, వైద్యం కోసం పాదయాత్ర చేశామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, రామన్ గౌడ్, గిరిధర్ గౌడ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు ఓటములను సమానంగా చూడాలి జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్

### - ఉమ్మడి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను, ఉత్సవాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ





**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆటలోని గెలుపు ఓటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించి క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనపర్చాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు శనివారం రోజు పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న శ్రీ భూ సమేత శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమం మరియు ఉమ్మడి తెలుగు రాష్ట్ర స్థాయి కబడ్డీ ప్రారంభోత్సవ కార్యక్రమాలు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో జరుగుతున్న ఉత్సవాలకు హాజరైన జిల్లా ఎస్పీని దేవాలయ అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్ణ కుంభంతో స్వాగతం పలికి స్వామివారికీ పూజా కార్యక్రమం నిర్వహించి ఎస్పీ ని సన్మానించారు. ఉత్సవాలను ప్రశాంతంగా భక్తి ప్రపత్తులతో జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు. సాంప్రదాయ నృత్యాలతో భక్తులను అలరించిన మహిళలను అభినందించి 2వేల నగదు బహుమానం అందజేశారు అనంతరం ఉమ్మడి తెలుగు రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం టాస్‌వేసి ఇరుజట్ల క్రీడాకారులను కరచాలనం చేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏ ఆటలోనైనా గెలుపు ఓటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక వికాసం, మనోధైర్యం, దేహదారుఢ్యం పెంచుకోవచ్చని అయితే ఆటల్లో ప్రతి ఆటగాడు తన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కబడ్డీ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణ రాష్ట్రానికి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త, వెంకటేశ్వర రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్, తేజ వర్ధన్, గ్రామస్తులు, గోపాల్, నీలవరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణయ్య, భాస్కర్, శ్యాంసుందర్, రాము, బాలగౌడ్, సోమగౌడ్, రవీందర్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల పుణ్యక్షేత్రంలో ఉచిత వైద్య శిబిరం : డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు

**చారకొండ మేజర్ న్యూస్** మండల కేంద్రానికి చెందిన గ్రామీణ వైద్యుడు చిలివేరు శ్రీనివాసులు శుక్రవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు చిలివేరు మల్లప్ప, మల్లమ్మ జ్ఞాపకార్థం శ్రీశైలం పుణ్యక్షేత్రాని వచ్చే భక్తులకు ఉచితం గా వైద్య శిభిరం ఏర్పాటు చేసి మందులు ఇవ్వడం జరిగిందని గ్రామీణ డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు అన్నారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో గత 15 ఏళ్ల నుంచి ఉచిత శిబిరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో గిరిధర్, శిరసాల రాఘవేంద్ర, డాక్టర్ చిలివేరు సత్యం, నాగార్జున భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా యువతకు అవకాశం కల్పించాలి

## - మండల యువజన అధ్యక్షుడు:మంగు శ్రీను



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల అధ్యక్షులు గా యువకులకు అవకాశం కల్పించాలని మండల పరిధిలోని కంసాన్ పల్లి గ్రామానికి చెందిన దామరగిద్ద మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు మంగు శ్రీను డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాల నుండి పార్టీలు మారకుండా ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ కార్యకర్తలకు భరోసా ఇస్తు బిఆర్ఎస్ ప్రభుత్వం,నాయకులు వేధించి కేసులు పెట్టినా,ఎప్పుడు ప్రజా సమస్యలపై పోరాడినట్టి యువ నాయకులకు దామరగిద్ద మండల అధ్యక్షులుగా అవకాశం ఇస్తే రాబోయే పది సంవత్సరాలు పార్టీ బలోపేతానికి కృషి చేస్తారన్నారు.చిన్న పెద్ద తేడా లేకుండా అందరినీ కలుపుకొని పోయే వ్యక్తికి అవకాశం ఇవ్వాలని,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అలాగే మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి , డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డిలను కోరుతున్నామన్నారు.

# తెలంగాణ మీసేవ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా వెంకట్రాంరెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలోని మీసేవ నిర్వాహకులు శనివారం జిల్లా కేంద్రంలో సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు బైరాశంకర్, ప్రధాన కార్యదర్శి మమ్మద్ మోహిద్ హాజరైయ్యారు. తెలంగాణ మీసేవ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా దామరగిద్ద మండల కేంద్రానికి చెందిన కోయిలకొండ వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా కంరోద్దీన్, శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఇమ్రాన్ ఖాన్, సంయుక్త కార్యదర్శులుగా కరుణానిధి,బి.రవి తోపాటు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ మీసేవ నిర్వాహకుల సహకారంతో సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తన్నారు. తాను సభ్యులందరికీ అందుబాటులో ఉండి తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి ముందుటనన్నారు.మీసేవ నిర్వాహకులు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా బాధ్యతతో నడుచుకుంటానన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక



**అచ్చంపేట మేజర్న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలంలోని బాణాల %ఉ% లక్ష్మీ పల్లి గ్రామంలో గ్రామ కమిటీ డిసిసి అధ్యక్షులు అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బాణాల గ్రామం, లక్ష్మీ పల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాణాల గ్రామ అధ్యక్షునిగా రాజ వర్ధన్ రెడ్డి, లక్ష్మీ పల్లి గ్రామ అధ్యక్షునిగా రొయ్యల శంకర్,ఈ కార్యక్రమంలో బల్మూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాస్(మైలారం), ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ లాల్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు పదార్థాలు అమ్మితే కట్టిన చర్యలు తప్పవు - ఎక్సైజ్ సి ఐ విప్లవ్ రెడ్డి



**జడ్చర్ల అర్బన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలు అమ్మితే కట్టిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సి ఐ విప్లవ్ రెడ్డి అన్నారు. శనివారం బాలానగర్ మండలం మొతిఘనాపూర్ గ్రామంలో ధనరాజ్ అనే వ్యక్తి గంజాయి అమ్ముతున్నాడు అనే పక్క సమాచారంతో ఎస్సై నాగరాజు తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు.ధనరాజ్ ఇంటిపై దాడి చేసి ఇంట్లో నిల్వ ఉంచిన 720 గ్రాముల గంజాయి నీ, ఇంటి ముందు పార్క్ చేయబడిన హొండా యాక్టివా వాహనం లో దాచిన 40 గ్రాములు గంజాయి మొత్తం 760 గ్రాముల గంజాయి పట్టుకున్నట్లు పేర్కొన్నారు.వీరి దగ్గర నుంచి హొండా యాక్టివా ను , మూడు మొబైల్ ఫోన్లు , 385 ఖాళీ ప్యాకెట్లు , ఎలెక్ట్రానిక్ కొలతల మెషిన్ నీ సీజ్ చేసినట్లు తెలిపారు.ఈ మొత్తం విలువ సుమారుగా రూపాయలు 1,20,000 గా ఉంటుందన్నారు. మొతిఘనాపూర్ లో నివాసముండే బిర్జూ సింగ్ అనే వ్యక్తి తో ధనరాజు రూపాయలు 20,000 కిలో చొప్పున కొనుగోలు చేసి 4 గ్రాముల ప్యాకెట్లు గా తయారు చేసి ఒక్కో పాకెట్ ను 300 లకు గ్రామ సమీపం లోని పరిశ్రమ లలో పనిచేసే కార్మికులకు సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితులను ఇద్దరిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో మురళీమోహన్ హెడ్ కానిస్టేబులు, సిద్దార్థ్ కానిస్టేబుల్, జ్యోతి కానిస్టేబుల్ ,చంద్ర మౌళి కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# మొండికుంట మత్స్యకార సొసైటీ కి చెందింది: వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి




**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మత్స్య పారిశ్రామిక సొసైటీ తెలుగు సంఘం మొండికుంటకు సంబంధించిన చెరువు వివాదం ప్రైవేట్ వ్యక్తులకు మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులకు మధ్య జరిగింది చెరువుకు సంబంధించిన విషయంలో శనివారం వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చెరువు వనపర్తి మత్స్య కార సొసైటీకి చెందుతుంది అని ఎస్సై పరిశీలించిన డాక్యుమెంట్లలో ఫిషరీస్ వనపర్తి జిల్లా %ూా.ణ% చేపలు పట్టుకొనుటకు పర్మిషన్ పత్రం మరియు వనపర్తి జిల్లా రెవెన్యూ శాఖ ఇచ్చిన సర్టిఫికెట్ మరియు చెరువుకు రకం కట్టిన పత్రాలు అన్ని పరిశీలించిన ఎస్ఐ ఈ మొండికుంట చెరువు వనపర్తి మత్స్య పారిశ్రామిక సంఘానికి చెందుతుంది వారికే చేపలు పట్టుకొనుటకు హక్కు అని వారి విచారణలో తేలినందున వారు పూర్తి హక్కు వనపర్తి మత్స్యకార సొసైటీ చెందుతుంది ఎస్ఐ అన్నారు. ఈ చెరువులో చేపలు పట్టుకొనుటకు వారే హక్కుదారులు అని అదేవిధంగా ఇతరులు ఎవరైనా ఈ చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లిన లేదా చేపలు పడుతున్న మత్స్యకారుల మీద దాడి వాగ్వాదం చేసిన దానికి సంబంధించిన సెక్షన్స్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుని అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని ఎస్సై హెచ్చరించారని ఈ విషయాన్ని పురస్కరించుకొని మత్స్యకారులు ఎస్సైకి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా తెలుగు మత్స్యకార సంఘం అధ్యక్షులు నందిమల్ల చంద్రమౌళి వనపర్తి మత్స్యపారిశ్రామిక అధ్యక్ష ఉపాధ్యక్షులు డైరెక్టర్లు బలమని కృష్ణయ్య ఉండే కోటి లక్ష్మయ్య పెద్దలు బలమో నాగేంద్రం రంగం బాలస్వామి రంగం మన్యం కొండ స్వామి వెంకటేష్ రాములు కురుమూర్తి మిగతా కుల సంఘం పెద్దలు యువజన సభ్యులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు వాహనాల మెకానిజంపై అవగాహన కలిగి ఉండాలి : శివ శంకర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పోలీసు వాహనాల డ్రైవర్లు మెకానిజం పై అవగాహన కలిగి ఉండాలనీ ఎం టి ఓ ఆర్ ఎస్సై శివ శంకర్ అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్ ఎం టి ఓ ఆర్ ఎస్సై శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆర్ ఎస్సై శివశంకర్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. వాహనాలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్ లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్నవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల యొక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళీ నాయక్ కి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు టి రామాంజనేయులు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని డికె.బంగ్లా లో భారత దేశ సరిహద్దు ప్రాంతాలలో నివాసముంటున్న అమాయక ప్రజలపై పాకిస్తాన్ సైన్యం జరిపిన దాడిని అడ్డుకొని, తన తోటి భారతీయుల రక్షణ కొరకు, భారత మాత సేవలో తన ప్రాణాలను ధారపోసి అమరుడైన వీర జవాన్ మురళీ నాయక్ కి పూలమాల వేసి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు టి రామాంజనేయులు మరియు బిజెపి నాయకులు ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ అయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, దేశ రక్షణ కోసం అమరవీర జవాన్ మురళీ నాయక్ చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తుందని , వారి త్యాగానికి దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని సవినయంగా గుర్తుచేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు,అక్కల రమా సాయిబాబా, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు, దరూర్ కిష్టన్న, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, జిల్లా ఐటి సెల్ కన్వీనర్ చిత్తరి కిరణ్, జిల్లా కార్యదర్శి స్వప్న, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహులు, మండల అధ్యక్షులు శ్రీనివాసులు, బిజెపి నాయకులు అనిల్, పాండు గాంజసాయి, శంకర్, వాసు,నరసింహులు, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# కాం(గెస్ సీనియర్ నేత ఎస్.కె.ఆర్ తండ్రికి ప్రముఖుల నివాళులు

★పార్టీలకతీతంగా వివిధ మండలాల నుండి తరలివచ్చిన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 10): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాం(గెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి తండ్రి సూధిని నర్సింహ్మారెడ్డి ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు శనివారం మాడ్గుల వాసవి ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మండల కాం(గెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలతో పాటు కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కాం(గెస్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సూధిని నర్సింహ్మారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ జడ్‌పిటిసిలు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, పగుడాల రవితేజ, అమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, మాజీ ఎంపిటిసిలు కొత్త పాండుగౌడ్, పులికంటి లక్ష్మిలక్ష్మయ్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య, పులికంటి లక్ష్మయ్య, గొర్రె రవీందర్‌రెడ్డి, కాట్ల యాదయ్య, అంబల్ల జంగయ్యగౌడ్, అందుగుల జయలక్ష్మిరాజు,కాట్రవత్ స్వప్నసురేష్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, ఏఎమ్‌సి డైరెక్టర్లు పల్లె జంగయ్యగౌడ్, జెల్ల రమేష్‌గౌడ్, మండల కాం(గెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాం(గెస్ కిసాన్‌సెల్ మండల మాజీ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, కాం(గెస్ సీనియర్ నాయకులు సూధిని శరత్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, గొర్రె రాంరెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, మసున విష్ణునేత, యువజన కాం(గెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, ఆర్కపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల యాదయ్య, మాడ్గుల ఈదమ్మ దేవాలయకమిటి సభ్యులు వరికుప్పల సురేష్‌లతో పాటు కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఏఎమ్‌సి వైస్ చైర్మన్ గూడురు భాస్కర్‌రెడ్డి, మాడ్గుల సింగిల్‌విండో చైర్మన్ సూధిని తిరుమల్‌రెడ్డి, ఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు జెల్ల శేఖర్‌గౌడ్, కడ్తాల్ మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు కసిరెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొని సూధిని నర్సింహ్మారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కాం(గెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సూధిని సునితకొండల్‌రెడ్డి కుటుంబీలను పరామర్శించారు.

# శ్రీరామ కాలనీ రోడ్లకు మహర్ధశ

★బీటీ రోడ్డు పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ



జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( మే 10):మహేశ్వరం నియోజకవర్గం కాం(గెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో రామ కాలనీ రోడ్లకు మహర్ధశ వచ్చిందని జల్‌పల్లి మున్సిపాలిటీ 18 వార్డు మాజీ కౌన్సిలర్ కె.లక్ష్మీనారాయణ అన్నారు.ఈ మేరకు శనివారం శ్రీరామ కాలనీలో ప్రారంభమైన బీటీ రోడ్డు పనులకు ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీరామ కాలనీ ప్రధాన రోడ్డు పనులకు 50 లక్షల నిధులు మంజూరు కాగా సీసీ రోడ్డు పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ అభివృద్ధి కాం(గెస్ పార్టీ ఇంచార్జి కేఎల్‌ఆర్‌తోనే సాధ్యమని, సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో కాలనీ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈసందర్భంగా కాలనీ ప్రజల తరపున కెఎల్‌ఆర్‌కు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. కార్యక్రమంలో కె.శ్రీకాంత్, జి.శివకుమార్, శ్రీహరి, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలి

▶▶ అప్పారెడ్డిపల్లిలో గౌరవరం నాగేశ్వర్‌రెడ్డి, దీపిక దంపతుల కుమార్తే ఎన్ఆర్ఐ ఆన్యరెడ్డి, ఆమె మిత్రుల ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు అవగాహన కార్యక్రమం ▶▶ మాజీ జడ్‌పిటిసి, కాం(గెస్ జిల్లా నేత గౌరవరం ప్రభాకర్‌రెడ్డితో కలిసి మహిళలకు ప్రణాళికతో కూడిన పొదుపు,వడ్డీలేని బ్యాంకు రుణాలపై మహిళా గ్రూపులకు వివరించిన ఎన్ఆర్ఐలు

▶▶ మహిళలంతా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి : మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి







మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 10): ఇంటికి దీపం ఇల్లాలని, మహిళలంతా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలను చక్కదిద్దుకోవాలని అమెరికా పౌరసత్వం కలిగి భారత్‌లో విద్యాభ్యాసం చేస్తున్న మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గౌరవరం నాగేశ్వర్‌రెడ్డి, దీపికరెడ్డి దంపతుల కుమార్తే గౌరవరం ఆన్యరెడ్డి కోరారు. మహిళా చైతన్యం, వారి అభ్యున్నతికి పాటుపడాలన్న సంకల్పంతో " ఫైనాన్స్ ఫర్ హర్ " అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి తెలంగాణవ్యాప్తంగా మహిళలకు పొదుపు, వడ్డీలేని బ్యాంకుల రుణాల సద్వినీయోగంతో పాటు మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మాడ్గుల మాజీ జడ్‌పిటిసి, కాం(గెస్ జిల్లా నాయకులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి నివాసం ఎదుట శనివారం ఫైనాన్స్ ఫర్ హర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయకసంఘాల సభ్యురాండ్లు, మహిళలకు ఆర్థిక వృద్ధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గౌరవరం ఆన్యరెడ్డి, ఆమె మిత్రులు ఒజాస్ చక్రవధనల, యశిత చెరెడ్డిలు హాజరై మహిళలకు బ్యాంకుల నుండి వడ్డీలేని రుణం పొందడం, పొదుపు, లఘు, కుటీర పారిశ్రామికరంగంలో రాణించేందుకు అవసరమైన వివరాలను క్షుణ్ణంగా వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రణాళికబద్ధంగా ముందుకు సాగి మహిళలు చిన్నతరహా పొదుపుతో పాటు మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలను సద్వినీయోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం మాడ్గుల మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అందివచ్చిన అవకాశాలను సద్వినీయోగం చేసుకొని మహిళలు ఆర్థిక, విద్య, ఉద్యోగ, సామాజికరంగాల్లో మరింత ఎదగాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాం(గెస్ ప్రభుత్వం మహిళాభ్యుధయానికి పెద్దపీట వేస్తూ ఇందిరా మహిళాశక్తి మిషన్ పాలసీతో 21వేల కోట్ల రూపాయల నిధులు వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తుతో పాటు మహి ళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండ రాజీవ్ ఆరోగ్యశ్రీ , ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసంతో పాటు రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫి, రైతుభరోసా, సన్న ఒడ్లకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు వంటి బృహత్తర పథకాలు అమలుచేస్తున్న ఘనత తెలంగాణ ప్రజాప్రభుత్వానిదన్నారు. అదేవిధంగా గతంలో ఏ ప్రభుత్వం సాహసించని ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పరిష్కరించి కేంద్రానికి పంపిన కాం(గెస్ ప్రభుత్వం బీసిలకు 42శాతం రిజర్వేషన్, కులగణన,బిపిఎల్‌కు దిగువన ఉన్న కుటుంబాలన్నింటిని ఉచితంగా సన్నబియ్యం పంపిణీ వంటి చారిత్మాక నిర్ణయాలు కాం(గెస్ ప్రభుత్వహాయంలో తీసుకోవడం జరిగిందని మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి వివరించారు. అప్పారెడ్డిపల్లి గ్రామంలో మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన తన సోదరుడి కుమార్తె గౌరవరం ఆన్యరెడ్డి, ఆమె మిత్రులను ఆయన అభినందించారు. అనంతరం గ్రామ మహిళలు, స్వయం సహాయకసంఘాల సభ్యురాండ్లకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ జడ్‌పిటిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆన్యరెడ్డి తల్లిదండ్రులు గౌరవరం నాగేశ్వర్‌రెడ్డి, దీపికరెడ్డితో పాటు కాం(గెస్ సీనియర్ నాయకులు పల్లేటి యాదయ్య, కాస సత్యనారాయణ, ఉడుతల వెంకటయ్యగౌడ్, కాస వెంకటేష్ కురుమ, కాట్రావత్ సురేష్‌నాయక్, రఘునాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 10): షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలను శనివారం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జన్మదినం సందర్బంగా ప్రార్థనా మందిరాలు, దేవాలయాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో బాగంగానే యువనాయకుడు వై మురళియాదవ్ కార్యకర్తలతో కలసి పేదలకు అన్న, వస్త్ర దానాలు చేశారు. పట్టణంలోని రెడ్‌రోజ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించారు. పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన రక్తదాన శిభిర కార్యక్రమంలో స్వచ్చందంగా 146 మంది యువకులు రక్తం దానం చేశారు. భారత్ పాక్ యుద్ధ నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన వీరజవాన్‌లకు వారు నివాళుర్పించారు. ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ దేశ సైనికులు యుద్ధంలో పోరాడి తీవ్ర గాయాలవడమే గాక ప్రాణాలు కోల్పోతున్నారని, వారికి అండగా తమ వంతుగా రక్తాన్ని దానం చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

చందన్ వెల్లి పారిశ్రామిక ప్రాంతంలో వలస కార్మికుల యొక్క శ్రమను పరిశ్రమల యాజమాన్యాలు దోచుకుం టున్నా యని కార్మిక శాఖ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను పునరుద్ధ రించాలని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటలకు పెరిగిందని అతి తక్కువ వేతనంతో వలస కార్మికులతో చందన్ వెల్లి పరిశ్రమల యాజమాన్యాలు వలస కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని అనేక ప్రమాదాలు జరిగిన పట్టించుకునే నాధుడు లేకుండా పోయాడని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మే 20న దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర కార్మిక సం ఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు బ్యాంకు ఉద్యోగులు అందరూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారని ఆ సమ్మెను చందనవెల్లి పారిశ్రామిక ప్రాంతంలో విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో చందన్ వెల్లి క్లస్టర్ సిఐటియు నాయకులు పింటూ దాసు గుప్తా కుమార్ యాదవ్, ప్రకాష్, విక్రమ్, మోసం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

### భారత రక్షణ శాఖకు ప్రతి పౌరుడు విధిగా

# విరాళాలు అందించాలి

⇨ భారత రక్షణ వ్యవస్థకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విరాళాలు ప్రకటించడం శుభ పరిణామం

⇨తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకుని రక్షణ శాఖకు నిధులు కేటాయించాలి

⇨ భారత ప్రతిష్టను మరింతల పెంపొందించేలా ప్రతి పౌరుడు కంకణబద్ధుడై ఉండాలి

⇨కాల్పుల విరమణకు ఇరుదేశాలు కుదుర్చుకున్న ఒప్పందం



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 10) :**
పహల్గాం దాడిలో భారతీయులు అన్యాయంగా పొట్టన పెట్టుకున్న పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులను అరికట్టడానికి భారత ప్రభుత్వం అన్ని రకాల చర్యలను తీసుకుంటుందంనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. దీనికి ప్రధాన కారణం పాక్ ప్రభుత్వం కవ్వింపు చర్యలకు ఎన్ని రకాలుగా దురాక్రమణలకు పాల్పడుతున్న సమర్థవంతంగా తిప్పికొడుతూ పాక్ రక్షణ వ్యవస్థను ధ్వంసం చేసిన ఘనత భారత ప్రభుత్వానిదే. పహల్గాం దాడుల నేపథ్యంలో భారత ప్రభుత్వం పాకిస్తాన్ మీద ఉగ్రవాద స్థావరాలపైనే దాడులు చేసిందే తప్ప పౌరులపై ఎలాంటి దాడులు చేయలేదు. కానీ పాకిస్తాన్ మాత్రం కావాలని భారతదేశంలోని జైసల్మేర్, రాజస్థాన్, జమ్మూ కాశ్మీర్, చండీగఢ్, పంజాబ్ నియంత్రణ రేఖల వెంబడి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న భారత ప్రభుత్వం మాత్రం రక్షణ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహిస్తూ భారత పౌరులకు ధన,మాన,ప్రాణాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటూనే పాకిస్తాన్ పై దీటుగా యుద్ధం చేయడం భారత ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు ప్రతి భారతీయ పౌరుడు సంతృప్తి చెందుతున్నారు. భారత ప్రభుత్వం గతంలో కంటే భిన్నంగా మొదట ప్రభుత్వానికి సింధు నది జలాల ఒప్పందాలను కాదని నది జలాలను అరికట్టడంతో పాకిస్తాన్ ప్రభుత్వం నీళ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అక్కడి ప్రజలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. భారత ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక లెక్క ఇప్పటినుంచి ఇంకో లెక్క అన్న విధంగా గతంలో కంటే భిన్నంగా పూర్తిగా సమర్థవంతంగా పాక్ ప్రభుత్వంపై దురాక్రమణను అడ్డుకుంటూనే పాక్ ప్రభుత్వాన్ని ఇతర దేశాల ముందు దోషిగా నిలబెడుతూ భారత్ తీసుకున్న అన్ని చర్యలు సమంజసమే అని అగ్రరాజ్యంతో పాటు రష్యా, మరిన్ని దేశాలు భారత ప్రభుత్వానికి సంఘీభావం తెలపడం శుభ పరిణామం. ఇదిలా ఉండగా భారత ప్రభుత్వం త్వరలో ఆర్థిక రంగంలో పరిపూర్ణమైన వృద్ధిని సాధిస్తుందన్న అనేక ప్రగతి నివేదికల ఆధారంగా కేవలం చైనా ప్రభుత్వం యొక్క ధమను నీతి వల్ల పాక్ ప్రభుత్వం భారతదేశంపై ఇలా ప్రతిసారి ఉగ్రదాడులకు పాల్పడుతూ భారతదేశ సార్వభౌమత్వానికి ఆటంకం కలిగిస్తూ దృశ్చర్యలకు పాల్పడుతుంది. కానీ ఈ క్రమంలో మోడీ ప్రభుత్వం మాత్రం తీసుకుంటున్న చర్యల పట్ల ప్రతి పౌరుడు సంతోషం వ్యక్తం చేస్తున్నాడు. అంతేకాకుండా భారత ప్రభుత్వ శక్తి సామర్థ్యాలను యుద్ధరంగంలో మొదటిసారిగా ప్రపంచ దేశాలు మన రక్షణ వ్యవస్థ తీసుకుంటున్న చర్యలను చూసి కంగారు పడుతున్నారు. ఉగ్రవాదులకు వెన్నులో వణుకు వచ్చేలా భారత ప్రభుత్వం సమర్థవంతంగా అన్ని చర్యలు తీసుకుంటున్న క్రమంలో భారతీయ ప్రతి పౌరుడు విధిగా తమ తమ హక్కుగా భావించి రక్షణ శాఖకు విరివిరిగా విరాళాలు అందించి రక్షణ శాఖ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తద్వారా ప్రతి భారతీయుడు కలలు కన్నా భారతదేశం అగ్ర రాజ్యాలకు తీసిపోదు అన్న చందంగా భారత ప్రభుత్వం నిలబడుతుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అందుకొరకు ప్రజలు విరాళాలు అందించాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**కాల్పుల విరమణకు ఇరుదేశాలు కుదుర్చుకున్న ఒప్పందం :**
విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రం మిశ్రీ శనివారం కీలక ప్రకటన చేశారు. ఈ కాల్పుల విరమణ ఒప్పందం శనివారం సాయంత్రం ఐదు గంటల నుంచి భారత్, పాక్ ప్రభుత్వలకు సైతం వర్తిస్తుందని తెలియజేశారు. ఈ కాల్పుల విరమణ గగనతలంలో, సముద్ర జలాలలో, భూభాగంపై అన్ని రకాల మిలటరీ ఆపరేషన్స్ నిలిపివేస్తున్నామని ప్రకటన విడుదల చేశారు. అలాగే ఈనెల 12వ తేదీన పాకిస్తాన్ ప్రభుత్వంతో చర్చ సైతం కొనసాగుతాయని తెలియజేశారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి....

⇨10లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సత్కారం

⇨విస్డం హై స్కూల్ కరెస్పాండెంట్ గౌస్ పటేల్

**పూడుర్ ,మేజర్ న్యూస్ (మే 10):**
చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని విస్డం హై స్కూల్ కరస్పాండెంట్ గౌస్ పటేల్,అడ్వకేట్ మహమ్మద్ రఫీ అన్నారు.శనివారం మండల పరిధిలోని మన్నెగూడ విస్డం హైస్కూల్లో ఎస్ఎస్సి లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతా విద్యార్థులకు చక్కటి విద్యా బోధన అందిస్తున్న విస్డం అధ్యాపక బృందాన్ని అభినందించారు.పది ఫలితాలలో 547 మార్కులతో ప్రథమ స్థానంలో చైతన, 544 మార్కుల తో నిత్య స్థానంలో సాఫియా హుస్సేని,536 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచిన అక్షయలను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, డైరెక్టర్లు ఎమ్మెల్యే కార్యం వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేటి నుండి ప్రారంభిక వర్గ ప్రారంభం

⇨ఖండ కార్య వ్యవహారక్ కంకంటి ఆంజనేయులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 10)**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నేటి నుండి కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద కళాశాల ఆవరణలో ప్రారంభిక వర్గ మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఖండ కార్యవాహ కంకంటి ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 15 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయసుగల ఎవరైనా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రారంభిక వర్గ ద్వారా దేశభక్తి, జాతీయ భావాలు, వ్యక్తిత్వ నిర్మాణం కు సంబంధించి అనేక విషయాలు తెలుసుకోవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రోడ్డు విస్తరణకు రూ.45 కోట్లు మంజూరు

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 10):**



కొడంగల్ మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణ పనులకు రూ.45 కోట్లు మంజూరైనట్లు ఆర్ అండ్ బీ శాఖ ఏఈ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం కొడంగల్ పట్టణంలో రోడ్డు విస్తరణ కు మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. తాండూర్-మహబూబ్ నగర్ రోడ్డును 100 ఫీట్ల వెడల్పుతో నాలుగు లైన్ లుగా విస్తరించి డివైడర్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

⇨వాహనాలు తనిఖీ చేసిన తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి

⇨పోలీసులు విస్తృత తనిఖీలు



**యాలాల మేజర్ న్యూస్:(మే10)**
పోలీసు సాధారణ తనిఖీలలో భాగంగా లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వాహనను ఆకస్మికంగా తనిఖీలు చేశారు,ఈ సందర్భంగా డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ... వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి ,వెహికల్ కి నంబర్ ప్లేట్ తప్పకుండా ఉండాలి,లైసెన్స్ అనేది ఉండాలి మద్యం త్రాగి వాహనాలునడపొద్దు, ఇన్సూరెన్స్ అనేది కూడా కచ్చితంగా వాహనాలకు ఉంచు కోవాలని ,ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని ,కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని ,అతివేగంతో కూడా వాహనాలు నడపవద్దని ,వాహనదారులకు సూచనలు చేశారు,ఈ కార్యక్రమంలో వాహనాల తనిఖీలో యాలాల ఎస్ఐ గిరి ప్రొబేషనరీ ఎస్సై వినోద్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## వైభవంగా యంనంపేట్ శ్రీ గోదా రంగనాధ స్వామి సహిత శ్రీ భూనీలా సమేతి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 10) :**



వేద పండితుల మత్రోచ్చరణల మధ్య స్వామివార్ల కళ్యాణ మహోత్సవం

పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలలో భగంగా శనివారం శ్రీ గోదా రంగనాథ స్వామి సహిత శ్రీ భూనీలా నమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ చైర్ పర్సన్ నర్రి మంజుల శ్రీశైలం ఆధ్వర్యంలో శ్రీ వేదపండితులు మత్రోచ్చరణల మధ్య వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో ఘట్కేసర్ సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవం తిలకించి. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈఓ భాగ్యలక్ష్మి, ఆలయ కమిటీ డైరెక్టర్లు పత్తెవు పోశెట్టి. పోలగోని శ్రీకాంత్ గౌడ్, శ్రీలత సత్యనారాయణ రెడ్డి, నునావత్ నాగార్జున, మాజీ కౌన్సిలర్లు సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సగ్గు శ్రీనివాస్, పొలగోని సహదేవ్ గౌడ్, పొలగోని కొండల్ గౌడ్, పొలగోని లక్ష్మణ్ గౌడ్, వినోద్, ఇటికాల రామకృష్ణ రెడ్డి, తదితర నాయకులు భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఏజెన్సీ గ్రామాల్లో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభానికి ఈనెల 18న తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అచ్చంపేటకు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బదవత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్, డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, ఆర్డీవో, డి.ఎస్.పి శ్రీనివాసులు, మరియు పోలీస్ డిపార్ట్మెంట్ సిఐ ఎస్సై లు డిపార్ట్మెంట్, ఎమ్మార్వోలు ఎంపీడీవోలు ఐటిడిఎ, ఉన్నత అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన పిఏసి మెంబర్ %ు% అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అంతరం మన్ననూర్ లోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్ లో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అలాగే పథకం వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ అనురాధ మరియు ఛైర్మెన్ లు మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం : ఎమ్మెల్యే జిఎంఆర్



**చిన్న చింతకుంట మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని నిరుపేదలకు రాష్ట్రముఖ్యమంత్రి సహాయనిధితోనే నిరుపేదలకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ ఎంతో మేలు చేకూరుతుందని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు శని వారం చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన గొల్ల ఆంజనేయులు యాదవ్ సతీమణి భాగ్యలక్ష్మి యాక్సిడెంట్ వలన గాయపడడంతో ఆమె వైద్య చికిత్స నిమిత్తము నిమ్స్ ఆసుపత్రికి సీఎం సహాయ నిధి ద్వారా రూపాయలు 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి ప్రొసీడింగును వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అందజేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కోస్గి బస్టాండ్‌లో ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీలు



**కోస్గి మేజర్ న్యూస్:** బస్టాండ్‌లో దొంగతనాలు నిర్మూలించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కోస్గి పోలీసు కానిస్టేబుల్ అంబయ్య గౌడ్ తెలిపారు. శనివారం కోస్గి బస్టాండ్‌లో ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అదేశాల మేరకు కోస్గి బస్టాండ్ లో ఫ్రింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ప్రయాణికుల మాటున రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటిని నిర్మూలించడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు, ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బస్టాండ్‌లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రయాణికులు విలువైన బంగారు ఆభరణాలను, బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు.

# ఆదమరిస్తే ఇక అంతే



**కోస్గి మేజర్‌న్యూస్:** అనునిత్యం వందల సంఖ్యలో రోగులతో సందడిగా వుండే ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్లక్ష్యం రాజ్యమేలుతుంది. శనివారం కోస్గి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో పక్కనే ఉన్న ఓ డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకుల తీరు ఇందుకు ఓ చక్కటి ఉదాహరణ గా నిలించింది. డయాగ్నోస్టిక్ లో రోగులను పరీక్షించే ఓ వైద్యుడు తన ఎలక్ట్రిక్ కారు చార్జింగ్ చేసుకోని విద్యుత్ తీగను పవర్ సాకెట్ ను అలాగే వదిలేసాడు. ఆసుపత్రి ప్రాంగణములో నిత్యం రోగులతో రద్దీగా ఉంటుంది. ప్రైవేట్ వ్యక్తులు తమ స్వంత అవసరాలకు ఆసుపత్రిలో ప్రాంగణాన్ని వాడుకోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వ ఆసుపత్రి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
జడ్చర్ల రూరల్, హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757

# కాంట చేసిన ధాన్యాన్ని తరలించాలని రాస్తారోకో



**గోపాల్పేట మేజర్ న్యూస్ :** కొనుగోలు కేంద్రాల వద్ద కాంట చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాంలకు తరలించాలని రైతులు ఆర్ అండ్ బి రోడ్ పైన రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అకాల వర్షాలు తో ధాన్యం తడిసే అవకాశం ఉందని కాంట చేసిన వెంటనే దాన్యాన్ని తరలించాలని అంతేకాక తరుగు తీయకూడదని రైతులకు కోరారు రైతులందరికీ డార్పిన్ కవర్లు లేకపోవడంతో దాన్యం తడుస్తుందని వెంటనే ధాన్యాన్ని తరలించాలని కోరారు సంబంధిత అధికారులు వచ్చి హామీ ఇచ్చేవరకు రాస్తారోకో విరమించమని రైతులు పట్టుబట్టగా సివిల్ సప్లై అధికారి విశ్వనాథం రైతుల దగ్గరకు వచ్చి రోజు నాలుగు లారీలను గోపాల్పేట గ్రామానికి పంపుతామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు రైతులు ఉన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మోహన్ రావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలో వరి తూకం చేస్తున్న పని తీరును,ఇప్పటి వరకు ఎన్ని క్వింటాలు వరిధాన్యం కొనుగోలు చేశారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లారీల కొరత ఉన్నందున ఆర్టీవో వెహికల్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడి లారీలను తెప్పించి వరి ధాన్యంను తరలించే ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం జీవరత్నం ఐకెపి సభ్యులు తదితరులున్నారు.

# నేడు పేటలో 2 గంటల పాటు విద్యుత్ అంతరాయం

**నారాయణపేటటౌన్ మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో నేడు ఉదయం 9 గంటల నుండి 11గంటల వరకు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు స్థానిక ఏఈ మహేష్ గౌడ్ తెలిపారు. 33/11కే.వి నారాయణపేట ఉపవిద్యుత్ కేంద్రంలో పునరుద్ధరణ పనులు నిర్వహించనున్న ఉందున రెండు గంటలు పట్టణ ప్రజలకు, గ్రామీణ ప్రాంతాల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. కావున వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

# నిరంజన్ షావలి దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోగల రంగాపూర్ గ్రామంలోని నిరంజన్ షావలి దర్గాను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు ఈ మధ్యే తమ ఆరోగ్యం మెరుగుపడటంతో అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని హజ్రత్ నిరంజన్ షావలి దర్గాను దర్శించుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పిఏసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.